నర్సన్న సన్నిధిలో భక్తుల రద్దీ

స్వామివారి దర్శనానికి క్యూలో ఉన్న భక్తులు

ధర్మపురి, జనవరి 21: ధర్మపురి లక్ష్మీనర్సింహస్వామి సన్నిధిలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. పుష్య ఏకాదశి పర్వదినం సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి క్షేత్రానికి తరలివచ్చిన భక్తులు మొదట గోదావరి నదిలో స్నానాలాచరించి సంకల్పాది పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీనర్సింహస్వామివారి ఆలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో స్వామివార్లను దర్శించుకొని గోత్రనామాదులతో పూజలు జరిపించుకున్నారు.

చికిత్స పొందుతున్న మదన్

మదన్‌ను ఆదుకోరూ..

- రోడ్డుప్రమాదంలో గాయపడి కోమాలో నిరుపేద కుటుంబానికి చెందిన మదన్
- చికిత్స కోసం రూ. 5 లక్షల ఖర్చు
- ఆర్థిక సహాయం కోసం ఎదురు చూపు

మేడిపల్లి, జనవరి 21: 'వల్లంపల్లిలో నిరుపేద కుటుంబానికి చెందిన అన్నందాసుల మదన్ ఓ రోడ్డు ప్రమాదంలో గాయపడి కోమాలో ఉన్నాడు.. దాతలు తమకు తోచినంత సాయం చేసి వైద్యానికి సహకరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల పట్టణంలో ఓ కార్యక్రమానికి హాజరై తిరిగి అర్ధరాత్రి వల్లంపల్లికి వస్తుండగా మోహన్‌రావుపేట సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొన్నది. ఈ ప్రమాదంలో కాలుకు, తలకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. డాక్టర్ పరీక్షించి కాలు మూడు చోట్ల విరిగిందని, మెదడులో రక్తం గడ్డ కట్టడంతో కోమాలో ఉన్నట్లు తెలిపారు. చికిత్స కోసం రూ. 5 లక్షల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. నిరుపేద అయిన మదన్‌కు తల్లి, భార్య, 3 నెలల పాప ఉన్నారు. గ్రామస్తులు మదన్ ఆర్థిక పరిస్థితిని సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో దాతలు ముందుకు వచ్చారు. వెల్మ ప్రవీణ్ రూ. 10 వేలు, కూటికల గంగారాజం రూ. 6 వేలు, దాసరి రఘు మిత్రబృందం రూ. 6 వేలు, సాంబారు సాయికుమార్, బద్దం ప్రతాప్‌రెడ్డి రూ.5 వేలు, గోవిందారం సర్పంచ్ కరండ్ల మధుకర్ రూ. 3 వేలు, మన్నెగూడెం మాజీ సర్పంచ్ తేలు నరేశ్ రూ.2500, చేపూరి నాగరాజు, కొండాపూర్ ఎంపీటీసీ మ్యాకల రాజు, మామిడి ధర్మారెడ్డి, వెల్మ నవీన్‌కుమార్ రూ. 2 వేల చొప్పున, మేన్నేని తిరుమల్‌రావు రూ.1111, చంద రమేశ్, శంకరి మహేందర్, మునుగూరి సంజీవ్, సర్పంచ్ తొటి తిరుపతిరెడ్డి, తొగరి లక్ష్మీపతి, రాచర్ల హన్మాండ్లు, రమేశ్ సోదీ, సర్పంచ్ ద్యావనపెల్లి అభిలాష్, చెక్కపెల్లి రఘు, బాలె వెంకటేశ్ రూ.వెయ్యి చొప్పున, ఉరుమడ్ల శేఖర్, కట్కం రవి రూ. 500 చొప్పున ఆర్థిక సహాయం చేశారు. దాతలు ముందుకు వచ్చి గూగుల్‌పే నంబర్ 9390609906, ఫోన్‌పే నంబర్ 7286999784కు డబ్బుల పంపి ఆర్థిక సహాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

చెన్నూరు ఎమ్మెల్యేకు బాధిత రైతుల వినతి

మెట్‌పల్లి రూరల్, జనవరి 21: ఎన్‌హెచ్ 63 విస్తరణలో భాగంగా నిజామాబాద్ జిల్లా పెర్కిట్ నుంచి మంచిర్యాల వరకు చేపట్టనున్న బైపాస్ రోడ్డు నిర్మాణంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని, న్యాయం చేయాలని మెట్‌పల్లి మండలం వెల్లుల్ల, బండలింగాపూర్, మేడిపల్లి గ్రామాల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగారావు, రాష్ట్ర నాయకుడు కృష్ణారావుతో కలిసి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిని హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం సమర్పించారు. తమ గ్రామాల శివారులో భూమి విలువ గజానికి రూ. 10 వేల నుంచి 20 వేల వరకు ఉందని, ఇంత విలువైన భూములు గుండా బైపాస్ నిర్మిస్తే తాము తీవ్రంగా నష్టపోతామని తెలిపారు. బాధిత రైతులను ఢిల్లీ తీసుకెళ్లి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో మాట్లాడి బైపాస్ రోడ్డులో అలైన్‌మెంట్ మార్చేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే వివేక్ రైతులకు హామీనిచ్చారు. బాధిత రైతులు బ్రహ్మయ్య, శంకర్, జలేందర్, నర్సయ్య తదితరులున్నారు.

మైనార్టీ గురుకులం పిలుస్తోంది

- దరఖాస్తులకు ఫిబ్రవరి 6వ తేదీ వరకు గడువు
- సద్వినియోగం చేసుకోండి
- రీజనల్ లెవల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ సయ్యద్ అహ్మద్

జగిత్యాల టౌన్, జనవరి 21: జిల్లాలోని మైనార్టీ బాలికల, బాలుర గురుకుల పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియంలో 2024-25 సంవత్సరానికి గానూ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రీజినల్ లెవల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ సయ్యద్ అహ్మద్ తెలిపారు. 5వ తరగతి నుంచి ఏడో తరగతి వరకు నూతన ప్రవేశాలు, మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తులు కోరుతున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తులను ఫిబ్రవరి 6వ తేదీ వరకు ఆన్‌లైన్లో లేదా నేరుగా విద్యా సంస్థకు వచ్చి సమర్పించాలని సూచించారు.

సీట్ల ఖాళీల వివరాలు

జగిత్యాల మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశాలకు 25 ముస్లిం బాలికలకు, క్రిస్టియన్ 5, 6వ తరగతిలో ముస్లిం-23, క్రిస్టియన్-1, 7వ తరగతిలో ముస్లిం-36, క్రిస్టియన్-1, జగిత్యాల బాలుర గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ముస్లిం బాలుర- 17, 6వ తరగతిలో ముస్లిం-22, క్రిస్టియన్- 1, 7వ తరగతిలో ముస్లిం- 27, క్రిస్టియన్-4 సీట్లు ఖాళీ ఉన్నట్లు రీజినల్ లెవల్ కో-ఆర్డినేటర్ వివరించారు.

జగిత్యాలలోని గర్ల్స్ గురుకుల స్కూల్

కోరుట్ల మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశాలకు ముస్లిం బాలురకు- 38, క్రిస్టియన్-5, 6వ తరగతిలో ముస్లిం-40, క్రిస్టియన్-4, సిక్కు-1, పార్సిస్-1, బుద్దిస్ట్-1, జైన్-1, 7వ తరగతిలో ముస్లిం-28, క్రిస్టియన్-3, సిక్కు-1, పార్సిస్-1, బుద్దిస్ట్-1, జైన్-1 సీట్లు.

మెట్‌పల్లి మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశాలకు ముస్లిం 34, క్రిస్టియన్-5, సిక్కు-1, పార్సిస్-1, బుద్దిస్ట్-1, జైన్-1, 6వ తగతిలో ముస్లిం 28, సిక్కు-1, పార్సిస్-1, బుద్దిస్ట్-1, జైన్-1, 7వ తరగతిలో ముస్లిం29, క్రిస్టియన్-4 , సిక్కు-1, పార్సిస్-1, బుద్దిస్ట్-1, జైన్-1 ఖాళీలు ఉన్నట్లు తెలిపారు.

ధర్మపురి మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో ముస్లిం-18, క్రిస్టియన్- 4, సిక్కు-1, పార్సిస్-1, బుద్దిస్ట్-1, జైన్-1 విద్యార్థులకు ఖాళీలు ఉండగా వీటికి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు.

క్రీడాకారిణి శాన్విని అభినందిస్తున్న ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్

క్రీడాకారిణికి ఎమ్మెల్యే అభినందన

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 21: జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన జగిత్యాల పట్టణానికి చెందిన విద్యార్థిని వేముల శాన్విని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అభినందించారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలువగా శాలువాతో సన్మానించారు. జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో మెరుగైన ప్రదర్శన చేసి తెలంగాణ జట్టు గెలుపునకు కృషి చేయాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆరె తిరుపతి పాల్గొన్నారు.

ఎన్ఆర్ఐ వ్యాపారవేత్తతో ఎమ్మెల్యే భేటీ

జగిత్యాల రాంబజార్‌కు చెందిన ఎన్ఆర్ఐ వ్యాపారవేత్త నలుమాసు ఓంకార్‌తో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పట్టణంలో ఆదివారం భేటీ అయ్యారు. 26 దేశాల్లో 50 వేల మంది ఉద్యోగుల సామర్థ్యం ఉన్న అప్లైడ్ మెటీరియల్స్ సంస్థ వైస్ చైర్మన్ నలుమాసు ఓంకార్ స్వగ్రామానికి రాగా, ఆదివారం ఎమ్మెల్యే భేటీ అయి పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు మంచాల కృష్ణ, నాయకులు శ్యామ్ సుందర్, నలుమాసు రామ్‌మనోహర్, రాచకొండ నరేందర్, జిడిగె పురుషోత్తం, గట్టు వామన్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

జగిత్యాల రూరల్, జనవరి 21: లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గర్వందుల నారాయణ గౌడ్‌కు ఇటీవల శస్త్ర చికిత్స కాగా ఆదివారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించారు. ఇదే గ్రామానికి చెందిన కొడిమ్యాల పద్మ అనారోగ్యంతో, కడకొండ నరేశ్ గుండె పోటుతో, నర్సింగాపూర్‌కు చెందిన ముద్దం లింగయ్య గౌడ్, కుడుకల బుచ్చన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఇక్కడ ప్రజాప్రతినిధులు జాన్, సునీతాలక్ష్మణ్, సరోజనా మల్లారెడ్డి, మహేశ్ ఉన్నారు.

ఓటరు జాబితా రూపొందించాలి

- తప్పులు లేకుండా చూడాలి
- ఎలక్టోరోల్ పరిశీలకురాలు శ్రీదేవసేన

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 21: ఎలాంటి తప్పులు, పొరపాట్లు లేకుండా ఓటరుకు సంబంధించిన అన్ని వివరాలతో కూడిన ఓటరు జాబితాను రూపొందించాలని ఎలక్టోరల్ పరిశీలకురాలు ఏ శ్రీదేవసేన అన్నారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా రెండో రోజు సైతం జిల్లాలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా జిల్లా కేంద్రంలోని మోడల్ స్కూల్‌లోని పోలింగ్ కేంద్రం 150, 151ను శ్రీదేవసేన కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషాతో కలిసి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పరిశీలకురాలు మాట్లాడుతూ, బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటరు సమాచారంతో పాటు లేటెస్ట్ ఫొటోలను తీసుకొని సవరణలు, మార్పులు, మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన వారి వివరాలను సేకరించాలన్నారు. అంతకు ముందు కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా జిల్లా కేంద్రంలోని ధరూర్ ప్రభుత్వ హైస్కూల్, పాత బస్టాండ్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని పోలింగ్ కేంద్రాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్డీవో నర్సింహమూర్తి, జగిత్యాల అర్బన్ తహసీల్దార్ వరందన్, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రంలో అధికారులు, బీఎల్‌వోలతో మాట్లాడుతున్న శ్రీదేవసేన, షేక్ యాస్మిన్ బాషా

నేడు సీతారాముల కల్యాణం

కోరుట్ల, జనవరి 21: పట్టణంలోని వాసవి కల్యాణ భవనంలో సోమవారం సీతారాముల కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పాలెపు రాముశర్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అయోధ్యలో రాములవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని పురవీధుల్లో శ్రీరాముడి ఉత్సవ మూర్తులతో శోభాయాత్ర నిర్వహిస్తామన్నారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హాంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319418-All

EDUCATION

★Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.
NT-319803-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

పోలింగ్ కేంద్రంలో వివరాలు తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ లత

పోలింగ్ కేంద్రం పరిశీలన

జగిత్యాల రూరల్, జనవరి 21: జాబితాపూర్ గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను ఆదివారం అదనపు కలెక్టర్ బీఎస్ లత పరిశీలించారు. స్పెషల్ సమ్మరి రివిజన్‌లో భాగంగా పోలింగ్ కేంద్రాలను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామ్మోహన్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న వేద పారాయణం

ధర్మపురి, జనవరి 21: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న వేద పారాయణలో ఆదివారం 21 మంది వేద పండితులు హోమాలను నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్, రెనొవేషన్ కమిటీ సభ్యులు రామన్న, పండితులు రమేశ్‌శర్మ, ముత్యాల శర్మ, ఉప ప్రధాన అర్చకుడు శ్రీనివాసాచార్యులు, ముఖ్య అర్చకుడు రమణయ్య, సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం

మారుతీనగర్, జనవరి 21: మెట్‌పల్లి గోల్‌హనుమాన్ ఆలయ ఆవరణలో వేదపండితులు మదన్‌శర్మ ఆధ్వర్యంలో శనివారం రాత్రి సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి 108 రకాల నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. హనుమాన్ దీక్షాపరులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

బోరు బావి పనులు ప్రారంభం

కథలాపూర్, జనవరి 21 : కథలాపూర్ నల్ల పోచమ్మ ఆలయం వద్ద బోరు బావి పనులకు ఆదివారం జడ్పీటీసీ భూమయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాగేశ్వర్‌రావు భూమి పూజ చేశారు. భక్తులకు నీటి సౌకర్యార్థం బోరు కోసం నిధులు మంజూరు చేసిన జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు, బీఆర్ఎస్ నాయకుడు చల్మెడ లక్ష్మీనర్సింహారావు, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య, గంగాధర్, ఎంపీటీసీ వేణు, లత పాల్గొన్నారు.

పద్మశాలీ సంఘం కార్యవర్గం

నూతనంగా ఎన్నికైన పద్మశాలీ సంఘం కార్యవర్గం

పెగడపల్లి, జనవరి 21: పద్మశాలీ సంఘం పెగడపల్లి కార్యవర్గ ఎన్నికలు ఆదివారం ఏకగ్రీవంగా జరిగాయి. అధ్యక్షుడిగా నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా గంగాధర్, ఉపాధ్యక్షుడిగా మల్లేశం, సంయుక్త కార్యదర్శిగా రవి, కోశాధికారిగా అశోక్, ప్రచార కార్యదర్శిగా రాజేశం, గౌరవాధ్యక్షుడిగా నర్సయ్య, సలహాదారులుగా నందయ్య, మల్లేశం, భూమయ్య, భూమయ్య, మార్కండేయ ఆలయ కమిటీ చైర్మన్‌గా వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా గోపి, ఉపాధ్యక్షుడిగా గంగయ్య ఎన్నికయ్యారు.

నిరూపయోగం.. విశ్రాంతి భవనం

- కొరవడిన ఆలనా..పాలన
- పట్టించుకోని రోడ్లు,భవనాల శాఖ

మెట్‌పల్లిలోని విశ్రాంతి భవనం

మెట్‌పల్లి, జనవరి 21: మెట్‌పల్లి పట్టణంలోని పోలీస్‌స్టేషన్ ఎదురుగా 63వ జాతీయ రహదారి పక్కన గల విశ్రాంతి భవనం నిరుపయోగంగా మారింది. రోడ్లు భవనాల శాఖ 35 కిందట జాతీయ రహదారి పక్కన ప్రభుత్వ ఉన్నతాధికారులు, ముఖ్య ప్రజాప్రతినిధులు వచ్చినప్పుడు విశ్రాంతి తీసుకోవడం కోసం అతిథి గృహాన్ని నిర్మించింది. నియోజకవర్గం పర్యటనకు వచ్చినప్పుడు, ఈ జాతీయ రహదారి మీదుగా వచ్చిపోయే సందర్భంలో వీఐపీలు ఇక్కడ విశ్రాంతి తీసుకునేవారు. ప్రస్తుతం ఆధునిక వసతులు లేకపోవడం, భవనం శిథిలావస్థకు చేరడంతో వీఐపీల తాకిడి లేక ఏళ్లతరబడిగా ఉపయోగంలో లేకుండా పోయింది. సంబంధిత శాఖ అధికారులు స్పందించి విశ్రాంతి భవనాన్ని వినియోగంలోకి తేవాలని పలువురు కోరుతున్నారు.

ప్రాజెక్ట్ నిర్మాణానికి సర్వే

కథలాపూర్, జనవరి 21: కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్ట్ నిర్మాణానికి అధికారులు భూ సర్వే పనులను ఆదివారం ప్రారంభించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఇటీవల కలెక్టర్ యాస్మిన్ బాషా నిర్వహించిన రివ్యూ మీటింగ్‌లో కథలాపూర్ మండలం కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ తెలిపారు. దీంతో కలెక్టర్ ఆదేశాలతో పనులను ప్రారంభించారు.

ఎల్ ఈడీ స్క్రీన్ల ఏర్పాటు

సారంగాపూర్, జనవరి19: సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని ఆయా గ్రామాల్లో అయోధ్యలో సోమవారం నిర్వహించే రాములవారి విగ్రహ ప్రతిష్ఠ వేడుకలను తిలకించేందుకు శ్రీరామ సేవాసమితి, ఇస్కాన్, విశ్వహిందూ పరిషత్ సభ్యుల ఆధ్వర్యంలో ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నారు. ఆదివారం రేచపల్లి హనుమాన్ ఆలయం వద్ద వేడుకలను లైవ్‌లో చూసేందుకు పెద్ద ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీరాముని భక్తి పాటలు, సినిమాలను ప్రదర్శించారు.

వ్యసనాలకు బానిస కావద్దు

సారంగాపూర్, జనవరి 21: యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎస్ఐ తిరుపతి అన్నారు. ఆదివారం రాత్రి పోతారం గ్రామ పంచాయతీ పరిధిలోని గణేశ్‌పల్లిలో ఎస్సీ ఆదేశాల మేరకు పోలీస్ కళాజాత ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మూఢ నమ్మకాలు, ఆత్మహత్యల నివారణ, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, గల్ఫ్ ఏజెంట్ల మోసాలు, సైబర్ మోసాలు, సీసీ కెమెరాల ఆవశ్యకత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ తిరుపతి మాట్లాడుతూ, సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఢిల్లీ రామారావు, పోలీస్ సిబ్బంది, కళాజాత బృంద సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నయనానందకరం.. నారసింహుని కల్యాణం

మెట్‌పల్లి రూరల్, జనవరి 21: వెల్లుల్లలో శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి కల్యాణోత్సవం నయనానందకరంగా జరిగింది. 24వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా అర్చకులు నంబి గోపాలకృష్ణశర్మ ఆధ్వర్యంలో మూడు రోజులుగా జరిగిన కల్యాణ బ్రహ్మోత్సవాలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు భక్తులకు మహా అన్నదానం చేశారు. కార్యక్రమంలో అర్చకులు నంబి మనోహర్‌శర్మ, రాజేందర్‌శర్మ, కిషన్‌శర్మ, మాలిశర్మ, ప్రధాన యాఘ్నికులు చౌట్‌పల్లి గంగాప్రసాద్ దీక్షితులు, రాజాగౌతమ్ శర్మ, శితికంట శర్మ, షణ్ముఖ శర్మ, విఠల్‌శాస్త్రి, వీడీసీ చైర్మన్ అంజయ్య, ఆలయ కమిటీ అధ్యక్షుడు నారాయణ, ఎంపీపీ సాయిరెడ్డి, వీడీసీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

మంగళ సూత్రం చూపుతున్న అర్చకులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

రాయికల్, జనవరి 21: పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988-89 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి విద్యార్థులందరూ ఒక దగ్గర చేరి, ఆనాటి జ్ఞాపకాలు, తీపి గుర్తులను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో చిలుకమర్రి మదన్ మోహన్, శ్రీ గద్దె గంగాధర్, కన్నెవేని రాజేందర్ రెడ్డి, పారిపెల్లి మహేశ్, శ్రీధర్, మనోహర్, గణేశ్, ఎక్సైజ్ ఎస్ఐ శిరీష, పవన్, ఐలయ్య, లలిత, సురేందర్, భూమయ్య, రాము, రమేశ్, ప్రకాశ్‌గౌడ్, పద్మ, లక్ష్మి, రాజేశం, రాంప్రసాద్, బాలరాజు, రాజేంద్రప్రసాద్, జుబీనా, నయీం, ఉమ పాల్గొన్నారు.

నగర సంకీర్తన

కోరుట్ల రూరల్, జనవరి 21 : అయిలాపూర్‌లో జై శ్రీరాం సేవా సమితి ఆధ్వర్యం లో ఆదివారం సీతారాముల చిత్రపటాలతో నగర సంకీర్తన చేశారు. సోమవారం అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ఠ జరుగుతున్న నేపథ్యంలో గ్రామంలో శ్రీ సీతారాముల ఉత్సవమూర్తులను శోభాయాత్రగా ఊరేగించి హనుమాన్ ఆలయంలో హోమం, కల్యాణం, తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు మధుసూదనాచార్యులు, హిందువాహిని నాయకులు, వానర సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

మెట్‌పల్లి, జనవరి 21: పట్టణంలో రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు. ఆదివారం ఉదయం మెట్‌పల్లి మండలం ఆత్మకూర్ వాగు నుంచి ఇసుకను తరలిస్తుండగా పట్టణ శివారులో పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

విప్ అడ్లూరి పరామర్శ

ధర్మపురి, జనవరి 21: రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న నేరెళ్లకు చెందిన జర్నలిస్ట్ అక్కనపల్లి బాబుకుమార్ ను ఆదివారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ జగిత్యాల దవాఖానలో పరామర్శించారు. ఇక్కడ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దినేశ్, ఉపాధ్యక్షుడు రాజేశ్, గఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉన్నారు.

రాజుబాయికి నివాళి

మేడిపల్లి, జనవరి 21 : బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు అంకం విజయసాగర్ తల్లి రాజుబాయి అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం దిన కర్మ చేశారు. జడ్పీ ఉపాధ్యక్షుడు హరిచరణ్ రావు, మాజీ మార్క్‌ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి రాజుబాయి చిత్ర పటం వద్ద నివాళులర్పించారు. ఇక్కడ ఎంపీపీ ఉమాదేవి, రాజారత్నకర్ రావు, సర్పంచ్‌లు అభిలాష్, సంపత్‌కుమార్, విండో చైర్మన్ రవీందర్‌రావు, మాజీ జడ్పీటీసీ జలంధర్, మాజీ వైస్ ఎంపీపీ వేణుగోపాల్‌రావు, నాయకులు ఉన్నారు.

క్రికెట్ టోర్నమెంట్

మేడిపల్లి, జనవరి 21 : భీమారం మండలం మన్నెగూడెం గ్రామానికి చెందిన రాజ్‌కుమార్ స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం 2010 – 11 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థులు నిర్వహించారు. విజేతకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రాజ్‌కుమార్ మిత్రులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

రాయికల్, జనవరి 21: ఇటిక్యాల గ్రామ పద్మశాలీ సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్షుడిగా సింగాని నవీన్, ఉపాధ్యక్షుడిగా జాప గంగాధర్, కోశాధికారిగా దాసరి నవీన్, ప్రధాన కార్యదర్శిగా బోగ రాజ్‌కుమార్, సలహా సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

జగిత్యాల కవికి సన్మానం

జగిత్యాల, జనవరి 21: ప్రముఖ జాతీయ సోషల్ మీడియా కవి గ్రూపు ఆధ్వర్యంలో జగిత్యాలకు చెందిన కవి ఓదెల గంగాధర్‌ను శాలువా, జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన గుండేటి రాజు, మాడిశెట్టి శ్రీనివాస్, మార విజయలక్ష్మి, మాడిశెట్టి మల్లేశం, గట్ల రమేశ్, వెన్న మహేశ్, గట్ల రాధాకిషన్, గట్ల ప్రతాప్‌తో పాటు పలువురు అభినందనలు అందించారు.

లెనిన్ వర్ధంతి

జగిత్యాల, జనవరి 21: జిల్లా కేంద్రంలోని కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యాలయంలో లెనిన్ వందో వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ